TGTEL/25/A0784

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | సోమవారం | 07 - 07- 2025 | సంపుటి : 1 | సంచిక : 35 | పేజీలు : 8 | వెల : 4/-





- నన్ను అడ్డుకోవడానికి వీల్లేదు
- అనుమతులు లేకుండానే ఇబ్బడిముబ్బడిగా ఫామ్ హౌస్‌లు
- అగ్రికల్చర్ ఫామింగ్ పేరుతో దర్జాగా దో నెంబర్ దందా
- కళ్లుమూసుకొని చూస్తున్న మున్సిపల్ అధికార్లు
- నాపేరు చెప్పేవాళ్లపై చర్యలు తీసుకోండి
- ఎమ్మెల్యే మల్ రెడ్డి
- ఇప్పటికైనా అధికార్ల తీరు మారుతుందా?
- ఎమ్మెల్యే మాటను లెక్కచేయకుండా డబ్బుకు దాసోహం అవుతారా?

# నేను ఎమ్మెల్యే మనిషిని

**పెద్ద అంబర్‌పెట్- నేటి ప్రభాత సూర్య :**

అక్రమార్కులు ఎమ్మెల్యే పేరును ప్రతి ఒక్కరు వాడుకోవడానికి వెనకాడరు. అలాంటి అక్రమాలే ఇప్పడు పెద్ద అంబర్‌పేట్ మున్సిపలిటి పరిధిలో చోటు చేసుకొంటున్నాయి. నేను ఎమ్మెల్యే మనిషి నేను ఫలాన వారి మనిషిని అంటూ అక్రమ దందాకు తెరలేపుతున్నారు. ఏ మాత్రం నిబంధనలను పాటించకుండా దో నెంబర్ దందాను దర్జాగా జరుపుకొంటున్నారు. పైగా ఈ దందాకు వాడుకొంటున్న రూట్ వింటే మరింత ఆశ్చర్యం కలుగుతుంది. నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు కేంద, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే స్వయం ఉపాధి పథకాలలో పొందిన లీజు భూములను వాడుకోవడం విశేషం. ఏ ఉద్దేశంతో ఈ భూములను నిరుద్యోగ యువతకు ఇచ్చామో వాటి కోసమే వాటిని వాడుకొంటున్నార లేదా అన్నది పర్యవేక్షించాల్సిన అధికార్లు అందింది తీసుకొంటూ కన్నెత్తి చూడటంలేదు. దీనికి ఎమ్మెల్యే సిఫార్సు అని ట్యాగ్ చేసి మరీ అధికార్లు తప్పించుకొని తిరుగుతున్నారు. దీంతో అక్రమార్కులు అక్రమ దందా మూడు పువ్వాలు ఆరు కాయలు అన్నట్లుగా సాగుతోంది. తాజాగా ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున్న విమర్శలు రావడంతో దీనిపై స్వయంగా ఇబ్రహీంపట్నం

మిగతా 2వ పేజీలో..

## సంక్షేమ పథకాలకు

# రోల్ మోడల్ మేమే

- అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణ
- కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంటు..
- కరెంటు అంటేనే కాంగ్రెస్ పార్టీ
- మేము వస్తే కరెంటు కోతలని విమర్శలు
- నిరంతర విద్యుత్ ఇచ్చి చూపిస్తున్నాం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నా. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యం.
- మల్లు భట్టివిక్రమార్క, డిప్యూటీ సీఎం

**(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీ వస్తే కరెంటు రాదని వివిధ పార్టీల నేతలు గతంలో అన్నారు. కానీ రాష్ట్రంలో కోతలు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అనిఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా.. వారికి జవాబు దారీగా తమ ప్రభుత్వం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు లేవన్నారు. రూ.17, 500 కోట్లు వ్యవసాయ వినియోగం కోసం విద్యుత్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మీకు మిగిలే నగదుతో మీ పిల్లలను చదివించుకోవచ్చని మహిళలకు ఆయన తెలిపారు. ఆ నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాయని వివరించారు. మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత అని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని.. అవి వచ్చే ఏడాదికి పూర్తవుతాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక





మిగతా 2వ పేజీలో..



## శుభమ్యాన్ షో!

- ఇంగ్లండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన టీమిండియా
- రెండో టెస్ట్‌లో భారత జట్టు ఘన విజయం
- బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తాచాటిన ప్లేయర్లు
- 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపు

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్‌పై సాధికారక విజయాన్ని నమోదు చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌పై టెస్ట్ మ్యాచ్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా నిలిచింది.

2 లో..




## జస్ట్ మిస్...

- వందే భారత్ రైలుకు తప్పిన ప్రమాదం
- లోకో పైలట్ అప్రమత్తతో తప్పిన పెనుముప్పు
- మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన

2 లో..

# తెలంగాణపై ఏపీ గాలం!

- తెలంగాణలోని ఆ బోర్డుపై చంద్రబాబు నాయుడి కన్ను
- ఆ బోర్డును ఆంధ్ర రాష్ట్రానికి తరలించుకుపోయే స్కెచ్
- కేంద్రానికి ఏపీ సీఎం లేఖ





**(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)**

రాష్ట్ర విభజన నేపథ్యంలో ఓ ప్రభుత్వ శాఖకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు చంద్రబాబు లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు జాతీయ మత్స్యఅభివృద్ధి బోర్డును హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారని చంద్రబాబు గుర్తు

మిగతా 2వ పేజీలో..

# యూరియా బ్లాక్ దందా

- నడిపిస్తోంది ఎవరో తేలాలి
- దీనిపై రేవంత్ రెడ్డి విచారణ చేయించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా లేదు.. రుణమాఫీ లేదు
- మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం



**(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)**


రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ దందాను దగ్గరుండి నడిపిస్తోంది ఎవరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరత ఎవరివల్ల ఏర్పడుతుందో చెప్పాలని అన్నారు. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మెతన్నలు ఎవరో వెంటనే రేవంత్ ప్రభుత్వం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రూ.266.50 ఉండాల్సిన బస్తా యూరియా ధర ఇప్పుడు రూ.325 ఎలా అయ్యిందో రైతులకే కాదు, రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలియాలని నిలదీశారు. రేవంత్ ప్రభుత్వం అడిగినట్లుగా రైతులు ఆధార్ కార్డులు ఇచ్చినా, వారికి కనీసం బస్తా ఎరువు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకుందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకుందో రైతులకు

మిగతా 2వ పేజీలో..

## నీటి విలువ కాంగ్రెస్‌కు

# తెలియడం లేదు

- కన్నేపల్లి పంప్‌హౌస్ నుంచి నీరు తీసుకోవచ్చు
- కానీ ప్రభుత్వం స్విచ్ ఆఫ్ మోడ్‌లో వెళ్ళింది
- కెసిఆర్ హయాంలో పండుగలా వ్యవసాయం
- మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శ



**(నేటి ప్రభాత సూర్య -పొలిటికల్ బ్యూరో)**

కాంగ్రెస్‌కు నీటి విలువ తెలియడం లేదని రేవంత్ రెడ్డి సర్కారుపై హరీష్‌రావు విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌పై కక్షతో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శిక్ష వేస్తున్నారని హరీష్‌రావు ఆరోపించారు. కన్నేపల్లి పంప్‌హౌస్ నుంచి నీరు తీసుకోవచ్చుని, కానీ రేవంత్ ప్రభుత్వం కావాలనేనిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం స్విచ్ ఆఫ్ మోడ్‌లో ఉందని ఎద్దేవా చేశారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా నీళ్లు తీసుకోవచ్చని అన్నారు. కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కోరారు. లేకపోతే తామే

మిగతా 2వ పేజీలో..

# భారీ వర్షాలతో జాగ్రత్త

- రోగాలు పొంచి ఉన్నాయి
- అప్రమంతంగా ఉండండి
- ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సూచన జారీ

రాష్ట్రంలో ప్రబలబోయే రోగాలు వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య సూచన జారీ చేసింది. రాబోయే నాలుగు రోజులు రెండు తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

2 లో..





# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- కుటుంబ సభ్యులకు భరోసా
- ఆపదలో ఆదుకునేవాడే నిజమైన స్నేహితులు
- అశోక్ కుటుంబానికి లక్ష నగదు సాయం అందజేత
- 50 కిలోల బియ్యం అందజేత
- చింతపట్లలో 1998-99 టెన్త్ పూర్వ విద్యార్థులు

**యాచారం- నేటి ప్రభాత సూర్య :**

మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన సుమారు నెలరోజుల క్రితం దొడ్డి అశోక్ మృతి చెందడం జరిగింది. ఆదివారం అనంతరం.అదే గ్రామానికి చెందిన 1998-99 పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబాన్ని భార్య రజిని, ముగ్గురు కూతుళ్లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెకు 1 లక్ష, నగదు, 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్యపడుద్దని, అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారు. ఆపదలో ఆదుకున్నవాడే. నిజమైన స్నేహితులని చింతపట్ల గ్రామములో తన స్నేహితులు అండగా నిలిచారు. ఆపదలో ఉన్నప్పుడు ఎంత కష్టమైనా సహాయం చేసి మనల్ని కాపాడే వాడే నిజమైన స్నేహితులని అన్నారు. స్నేహమంటే కేవలం సరదాగా గడపడం మాత్రమే కాదు కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుద్దాం అని నిలువెత్తు చాటారు.ఆ గ్రామంలో పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, ఆయన కుటుంబం అశోక్ స్నేహితులని అభినందించారు. వారి భార్య రజిని ఆర్థిక సాయం అందించిన అక్కలు, అన్నయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. స్నేహితులంటే ఇలా ఉండాలని ప్రతి ఒక్కరూ వారిపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జస్ట్ మిస్...



- వందే భారత్ రైలుకు తప్పిన ప్రమాదం
- లోకో పైలట్ అప్రమత్తతో తప్పిన పెనుముప్పు
- మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన

**(నేటి ప్రభాత సూర్య -జనరల్ బ్యూరో)**

ఇటీవల కాలంలో విమాన, రైలు ప్రమాదాలు పెరిగిపోయాయి. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్ బయలుదేరిన వందే భారత్ ఎక్స్ప్రెస్ తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలోకి ప్రవేశించింది. తాళ్లపూసలపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో ట్రాక్ పైకి ఒక్కసారిగా ఎద్దు రావడంతో భారీ వేగంతో ఢీకొట్టింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే చనిపోయింది. ఈ హఠాత్ పరిణామంతో లోకో పైలట్లు వెంటనే స్పందించి రైలును నిలిపేశారు. స్థానిక స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు వచ్చి ట్రాక్ను క్లియర్ చేశారు. ఈ ఘటనలో రైలు ముందు భాగం దెబ్బతింది. దానికి వెంటనే మరమ్మతులు చేసే వీలు లేకపోవడంతో రైలు అలాగే వెళ్లిపోయింది. ఈ అనూహ్య ఘటనతో మహబూబాబాద్ మార్గంలో రైళ్ల రాకపోకలకు కాసేపు అంతరాయం కలిగింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలుస్తోంది.

**వందే భారత్కు కుక్క బ్రేక్**

కుక్కను ఢీకొట్టిన కారణంగా వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ఆగి పోయిన ఘటన బాపట్ల జిల్లాలో చోటుచేసుకుంది. విజయవాడ - చెన్నై వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ఆదివారం చీరాల రైల్వేస్టేషన్ సమీపంలో అర్ధాంతరంగా ఆగిపోయింది. విజయవాడ- చెన్నై వందే భారత్ రెలుకు చీరాలలో స్టాపింగ్ లేదు. అయినప్పటికీ.. రైలు ఆగిపోవటంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే కుక్కను ఢీకొట్టడంతో రైలు ఆగిపోయినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కుక్కను ఢీకొనటంతో ఎయిర్బ్రేక్ పట్టేసిందని.. దీంతో రైలు అర్ధాంతరంగా నిలిచిపోయినట్లు తెలిపారు. సుమారుగా 20 నుంచి 25 నిమిషాలు రైలు అక్కడే ఆగిపోయింది. లోకో పైలెట్లు స్థానిక రైల్వే సిబ్బంది సహకారంతో మరమ్మతులు చేశారు. దీంతో 27 నిమిషాల తర్వాత చీరాల రైల్వేస్టేషన్ నుంచి రైలు బయల్దేరి వెళ్లింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# భారీ వర్షాలతో జాగ్రత్త

- రోగాలు పొంచి ఉన్నాయి.. అప్రమంతంగా ఉండండి
- ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సూచన జారి

**(నేటి ప్రభాత సూర్య -జనరల్ బ్యూరో)**

రాష్ట్రంలో ప్రభల బోయే రోగాలు వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని ప్రజలకు ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య సూచన జారీ చేసింది. రాబోయే నాలుగు రోజులు రెండు తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో జూలై 6 నుంచి 9 తేదీల మధ్య ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉరుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, గాలిలో తేమ శాతం పెరిగే అవకాశం ఉన్నందున, నీరు, గాలి ద్వారా సంక్రమించే వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించింది. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్గున్యా వంటి దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇంట్లోకి దోమలు రాకుండా రాత్రి వేళల్లో తలుపులు, కిటికీలను మూసివేయాలి. ముఖ్యంగా చిన్నపిల్లల పడకలను దోమ తెరలతో కప్పడం తప్పనిసరి.ఇంటి పరిసరాల్లో నీరునిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులైన టైఫాయిడ్, కలరా వంటివి ప్రబలకుండా ఉండాలంటే.. ఫిల్టర్ చేసిన లేదా కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలి. గాలి ద్వారా సంక్రమించే వ్యాధులైన (వైరల్ జ్వరాలు, ఇన్ఫ్లుఎంజా) నివారణకు.. జబ్బుపడిన వారితో నేరుగా స్పర్శను (హ్యాండ్షేక్ వంటివి) నివారించాలి. జ్వరం, దగ్గు, తలనొప్పి, గొంతునొప్పి, శరీర నొప్పులు వంటి ఫ్లూ లక్షణాలు కనిపిస్తే, తక్షణమే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలని అధికారులు అడ్వైజరీలో పేర్కొన్నారు.

# శుభమ్యాన్ షో!



- ఇంగ్లండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన టీమిండియా
- రెండో టెస్ట్లో భారత జట్టు ఘన విజయం
- బ్యాటింగ్, బౌలింగ్లో సత్తాచాటిన ప్లేయర్లు
- 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్పై గెలుపు





**స్పోర్ట్స్ ప్రతినిధి - నేటి ప్రభాత సూర్య :**

ఎడ్జ్బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్లో టీమిండియా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్పై సాధికారక విజయాన్ని నమోదు చేసింది. ఎడ్జ్బాస్టన్లో ఇంగ్లండ్పై టెస్ట్ మ్యాచ్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా నిలిచింది. అటు బ్యాటింగ్లోనూ, ఇటు బౌలింగ్లోనూ రాణించి ఇంగ్లండ్పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి ఇన్నింగ్స్లో సిరాజ్ ఆరు వికెట్లు, రెండో ఇన్నింగ్స్లో ఆకాష్ దీప్ ఆరు వికెట్లు తీసి ఇంగ్లండ్ వెన్ను విరిచారు. దీంతో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్పై గెలుపొందింది. శనివారమే మూడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ ఐదో రోజు లంచ్ సమయానికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. 83 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఇంగ్లండ్ను జేమీ స్మిత్ (44 నాటౌట్), బెన్ స్టోక్స్ (33) ఆదుకున్నారు. ఆరో వికెట్కు 70 పరుగులు జోడించారు. అయితే ఈ జోడీని వాషింగ్టన్ సుందర్ విడదీశాడు. బెన్ స్టోక్స్ను ఆరో వికెట్గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత మిగతా బ్యాటర్లు ఎవరూ భారత బౌలర్లను ఇబ్బంది పెట్టలేకపోయారు. రెండో ఇన్నింగ్స్లో ఆకాష్ దీప్ ఆరు వికెట్లు దక్కించుకోగా, సిరాజ్, ప్రసిద్ధ్, వాషింగ్టన్ సుందర్, జడేజా ఒక్కో వికెట్ తీశారు. ఇక, కెప్టెన్ శుభ్మన్ గిల్ తొలి ఇన్నింగ్స్లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్లో భారీ శతకం చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా, జైస్వాల్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ అర్ధశతకాలు సాధించారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో సిరాజ్ ఆరు వికెట్లు తీసి పతనాన్ని శాసించాడు. రెండో ఇన్నింగ్స్లో ఆకాష్ దీప్ ఆ బాధ్యతను తీసుకున్నాడు. ఈ మ్యాచ్లో ఆకాష్ దీప్ మొత్తం పది వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్లో టీమిండియా తొలి ఇన్నింగ్స్లో 587 పరుగులు, రెండో ఇన్నింగ్స్లో 427/6 పరుగులు చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 407 పరుగులు, రెండో ఇన్నింగ్స్లో 271 పరుగులు చేసింది.

# నేను ఎమ్మెల్యే మనిషిని

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. తనపేరుపై ఎవరైనా వాడుకొని నిబంధనలు విరుద్ధంగా ఫామ్ హౌస్ లు ఇతర కార్యక్రమాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వయంగా ఎమ్మెల్యే అధికార్లను ఆదేశించారు. తన పరిధిలోని మాజీ కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులకు కూడా సూచనలు చేశారు. అయితే ఆచరణలో అధికార్లు పర్యవేక్షణ అన్నది ఇంకా ప్రారంభంకాలేదు. ఇక్కడ పెద్ద ఎత్తున్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రస్తుత పరిస్థితిపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇక వివరాలలోకి వెళ్లితే...ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా యువత స్వయం ఉపాధి వైపు మొగ్గుచూపుతుంటే ప్రభుత్వాలు కూడా వాటిని ప్రోత్సహించే కార్యక్రమాలకు శ్రీకారంచుడుతున్నాయి.ఇంతవరకు బాగానే ఉన్నా ఏ స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం నుంచి సదుపాయాలు పొందుతున్నారో వాటి ఉద్దేశం పక్కదారిపడుతున్నట్లు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమముల రెవెన్యూ పరిధిలో కనిపిస్తోంది. ఇంటి నిర్మాణానికే అనుమతులు అవసరం. ఇక ఫాంహౌస్ల నిర్మాణానికి అంటే అనుమతులు అంతే కఠినంగా ఉంటాయి. కానీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో పరిస్థితులు వేరుగా కనిపిస్తున్నాయి. ఇంటి నిర్మాణానికి అనుమతులు కష్టం కావచ్చేమో గానీ ఫాం హౌస్లకు మాత్రం ఇబ్బంది కలగడంలేదు. అంటే ఇక్కడ స్పష్టంగా తెలుస్తోంది ఏమిట అంటే వీటి నిర్మాణం కోసం ఎలాంటి అనుమతులు లేకపోవడమే. ఇలా పెద్ద అంబర్ పేట్ పరిధిలో చాలా వరకు ఫాంహౌస్లు ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ఈ విషయం మున్సిపల్ శాఖ అధికార్లకు తెలిసినా వారు కూడా దీనిని లైట్ తీసుకొంటున్నట్లు సమాచారం. దీనికి కారణం వారికి అందాల్సింది సమయానికి అందడమేనని స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇలా అనుమతి లేకుండా కొనసాగుతున్న ఈ ఫాం హౌస్ లపై నిఘా లేకుంటే అక్కడ జరిగే అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఏ మాత్రం ఉంటుందో ఇట్టే అర్థమవుతోంది. ఈ ఫామ్ హౌస్ లలో రేవ్ పార్టీలతో పాటు ఇతర అసాంఘిక కార్యక్రమలు సాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికుల నుంచి వస్తున్నాయి.

**పర్యవేక్షణకు ఎందుకు జంకు?**

ఏ నిర్మాణానికైనా ఫాం హౌస్ నిర్వాహణకైనా దేనికైనా అనుమతులు అవసరం. ఆ అనుమతుల గురించి తనిఖీలు చేయడం అక్కడి వాతావరణంపై నిరంతరం నిఘా పెట్టడం అధికార్ల బాధ్యత.ఆ బాధ్యతనుంచి మున్సిపల్ అధికార్లు, పోలీస్ యంత్రాంగం కూడా తప్పుకొంటున్నాయన్న విమర్శ వస్తోంది. తాము ఏబాధ్యత నిర్వహించాలో సంబంధిత శాఖ అధికార్లకు తెలుసు. అయినా ఆ బాధ్యతను పాటించడంలేదంటే కారణం ఏమై ఉంటుందో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఇలాంటి అక్రమాలన ఉపేక్షించొద్దని, తను పేరు చెప్పినా వారిని ఉపేక్షించోద్దని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టంచేశారు. మరి ఇప్పుడైనా మున్సిపల్ అధికార్లు ఈ అక్రమార్కులపై కొరఢా ఝులిపిస్తారా లేదా అన్నది వేచిచూడాలి. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ఈ అక్రమాలపై స్పందించాక కూడా అధికార యంత్రాంగంలో ఇంకా కదలిక రాలేదంటే మరో కోణంలో ఆలోచించాల్సివుంటుంది. మరి మున్సిపల్ అధికార్లు ఈ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపి తాము నిజాయితీగా ఉన్నామని నిరూపించుకొంటారా లేక మా మౌనం మీరే అర్థం చేసుకోండి అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

# సంక్షేమ పథకాలకు రోల్ మోడల్ మేమే

మొదటిపేజీ తరువాయి..

పోయిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆ నాడు చట్ట సభలో ప్రకటించామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదని విమర్శించారు. నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్నానని మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే తమ లక్ష్యమన్నారు. ఏకాదశి రోజున పేద వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నామని తెలిపారు. మీ ఓటు వృధా కానివ్వనని గతంలో తాను మాటిచ్చానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక మంత్రిగా ఉండి.. ప్రతి రూపాయి పోగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే.. రేషన్ కార్డులున్న 95 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. రూ.13,500 కోట్లు సన్న బియ్యం కోసం కేటాయించామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు. రూ. 21,500 కోట్ల నగదును మహిళలకు వడ్డీ లేని రుణాలుగా ఇచ్చామని వివరించారు. గత ప్రభుత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు సైతం ఇవ్వలేదని మండిపడ్డారు. రూ. 6 వేల కోట్ల నగదును మహిళల ఉచిత బస్సు ప్రయాణం కింద ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రూ. 21 వేల కోట్ల మేర నగదును మూడు నెలల్లోనే రుణ మాఫీ చేసిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన చరిత్ర తమ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని.. ఇంకా 30 వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని వివరించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు తాము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయలేదని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు.

# మహిళలకు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

- అధికారులు స్పందించకపోతే శాంతియుత దీక్ష!
- బిజెపి కేశంపేట్ మండల అధ్యక్షురాలు రోళ్ళు రాధిక

**షాద్నగర్ - నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ :**

కేశంపేట్ మండల కేంద్రంలో మహిళా మాతృమూర్తులకు.. టాయిలెట్స్ లేనందున ఎవరికి చెప్పుకోలేని ఇబ్బందులు..? పత్రిక సమావేశంలో భారతీయ జనతా పార్టీ కేశంపేట్ మండల అధ్యక్షురాలు రోళ్ళు రాధిక ఆవేదన తెలియజేసిన విషయం అందరికీ తెలిసినదే. ఆదివారం రోళ్ళు రాధిక స్పందిస్తూ మండల అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ విషయం పైన స్పందించకపోతే ఎంపీడీవో ఆఫీస్ ముందు శాంతియుత దీక్ష చేసి అధికారులకు ప్రజాప్రతినిధులకు మండల ప్రజలకు మహిళలకు అధికారుల తీరు తెలిసే విధంగా దీక్ష చేస్తూ ముందుకు సాగుతామని మండల కేంద్రంలో మహిళలకు టాయిలెట్స్ కట్టించే వరకు ఉద్యమం సాగిస్తామని నేటి ప్రభాత సూర్య తో తెలిపారు.



# తెలంగాణపై ఏపీ గాలం!

మొదటిపేజీ తరువాయి..

చేశారు. 2006లో హైదరాబాద్లో జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి.. మత్స్య అభివృద్ధి కార్యకాలాపాలకు అవకాశం ఇచ్చారని చంద్రబాబు లేఖలో వివరించారు.

**అమరావతికి తరలించాలని కేంద్రానికి విజ్ఞప్తి**

హైదరాబాద్లో ఉన్న జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలన్న చంద్రబాబు..అందుకు గల కారణాలను లేఖలో వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటికీ.. ఆక్వా, మత్స్య ఉత్పత్తులలో ఏపీదే కీలకమైన వాటా అని చంద్రబాబు వివరించారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలని చంద్రబాబు కోరారు. దేశ ఆక్వారంగానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తోందని.. ఏపీలో సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏపీలో రొయ్యల పరిశ్రమ కూడా అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చంద్రబాబు లేఖలో వివరించారు. మొత్తంగా జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు ఏపీలో ఏర్పాటు చేయడానికి అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.

**టిబిజెపి అధ్యక్షుడి ఎంపికలో చంద్రబాబు పాత్ర : బండి సంజయ్ కీలక కామెంట్స్**

కేంద్ర మంత్రి రాజీవ్రంజన్ సింగ్కు రాసిన లేఖలో చంద్రబాబు కొన్ని లెక్కలు కూడా ప్రస్తావించారు. దేశంలో చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ వాటా 29.1 శాతం ఉందని చంద్రబాబు కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే మత్స్య రంగం ద్వారా ఏపీలోని 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. భారతదేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీ వాటా 32 శాతంగా ఉందని... దీని విలువ రూ.19,420 కోట్లుగా వివరించారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని.. మత్స్య అభివృద్ధి సంస్థలను ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో చంద్రబాబు వివరించారు. మరోవైపు ఏపీలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా సాగుకు కేంద్రంగా ఉన్నా, పరిశోధన కేంద్రం, సాంకేతిక నిపుణులు లేరని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. దీంతో ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు అవకాశం లేకుండా పోయిందని.. ఈ నేపథ్యంలో ఏపీలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్రాకిష్ వాటర్ ఆక్వాకల్చర్ ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్కు చంద్రబాబు లేఖ రాశారు.

# యూరియా బ్లాక్ దందా

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ ప్రభుత్వం వివరించాలని కోరారు.రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసా లేదు.. రైతు రుణమాఫీ లేదని మండిపడ్డారు. కనీసం అప్పు తెచ్చి వ్యవసాయం చేద్దామంటే ఆఖరికి ఎరువులకు కూడా కరువు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రైతు సమస్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు.

# నీటి విలువ కాంగ్రెస్కు తెలియడం లేదు

మొదటిపేజీ తరువాయి..



కన్నేపల్లి వెళ్లి మోటార్లు ఆన్చేస్తామని హెచ్చరించారు. కేసీ ఆర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి వెళ్తామని హరీష్రావు పేర్కొన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండు గలా మారిందని హరీష్రావు ఉద్ఘాటించారు. కేసీఆర్ పాలన లోని పదేళ్లలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని చెప్పుకొచ్చారు. రైతు పక్షపాతిగా నిలిచిన కేసీఆర్కు అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్ పాలనపై కాంగ్రెస్ నేతలు బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు.

## హిందూ వాద రాజకీయానికి పునాది వేశాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ: బీజేపీ నేత శ్రీనివాస్



**మందమర్రి, జూలై 6 (నేటి ప్రభాత సూర్య):**
తొలి హిందూ వాద రాజకీయ పార్టీ స్థాపించిన గొప్ప నాయకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ సీనియర్ నాయకుడు అందుగల శ్రీనివాస్ రజనీస్ జైన్ పేర్కొన్నారు. ఆదివారం కేతనపల్లిలో ఆయన జయంతి పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ "దేశానికి శ్యామ్ ప్రసాద్ చేసిన సేవలు మరువలేనివి. దేశభక్తితో ఆయన చేపట్టిన ప్రయత్నాలే నేటి బీజేపీకి పునాది" అని అన్నారు.ఈ సందర్భంగా పలువురు బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



**మంచిర్యాల,నేటి ప్రభాత సూర్య ప్రతినిధి జూలై 6**
క్యాతనపల్లి అమ్మ గార్డెన్ కాలనీలో నివాస ముండే తడక దినేష్ (26) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన సంఘటన కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దినేష్ తల్లిదండ్రులు అమెరికాలో ఉంటుండటంతో అతడు ఇక్కడ ఒంటరిగా జీవించేవాడు. శనివారం రాత్రి గుర్తు తెలియని మాత్రలు మింగిన దినేష్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అతడి స్నేహితులు రిపీటెడ్ గా ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో అనుమానంతో అతని ఇంటికి వెళ్లారు. అక్కడ అపస్మార స్థితిలో కనిపించడంతో అతడిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే దినేష్ మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనపై ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. మరణానికి గల అసలు కారణం తెలియాల్సి ఉంది.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట: మంత్రి వివేక్



**చెన్నూర్, జూలై 6 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వోఆర్ వాటర్ ప్లాంట్‌ను రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం ప్రారంభించారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "పేదల ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్. కాంగ్రెస్ నాయకులు.పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ అభివృద్ధి




**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధి ఇంజాపూర్ గ్రామంలోని ప్రకాష్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కాలనీవాసులంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ మాజీ సర్పంచ్ మల్లెల నర్సింహా ,మల్లెల రవి శంకర్ ,మల్లెల జంగయ్య , మల్లెల లక్ష్మయ్య ,మల్లెల కిషన్ , మల్లెల దర్శన్ , మల్లెల వంశీ ,మల్లెల ప్రేమ్ సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గ్రంథాలయంలోకి సిమెంట్ బస్తాలు

**చెన్నూర్ మండలం, జూలై 6(నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
కిష్టంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ గ్రంథాలయం అనూహ్యంగా సిమెంట్ నిల్వ గోదాముగా మారింది. స్థానికంగా ఓ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు, శనివారం ఈ గ్రంథాలయంలో భారీగా సిమెంట్ బస్తాలను నిల్వచేశారు.ఈ గ్రంథాలయం గత పాలకుల కాలంలో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించబడింది. అయితే, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు ఇది ప్రారంభం కాలేదు. ఇదే విషయాన్ని ఆసరాగా చేసుకుని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సిమెంట్ నిల్వ కోసం ప్రభుత్వ గ్రంథాలయాన్ని అనధికారికంగా వినియోగించడం చర్చనీయాంశమైంది.స్థానికులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రయోజనాల కోసం నిర్మించిన శాశ్వత సదుపాయాన్ని ఇలా వ్యక్తిగత అవసరాలకు వాడడం తీవ్రంగా తప్పుబడతుండగా, దీనిపై సంబంధిత



శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేస్తున్నన్నారు.

## మోడీ సంక్షేమ పథకాలు - దేశానికి దిక్సూచి



**చెన్నూర్, జులై 6 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికి దిశానిర్దేశంగా నిలుస్తున్నాయని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం చెన్నూరు పట్టణంలో కేంద్ర ప్రభుత్వ విజయాలను వివరించే కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:౧ "భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సమర్థ నాయకత్వం, ఆర్థిక విధానాల ఫలితంగా భారత దేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది," అని తెలిపారు.అతని నేతృత్వంలో దేశంలో నూతన అవకాశాలు, సామాజిక భద్రతా పథకాలు, ప్రజల నిత్యజీవితంలో గణనీయమైన మార్పులకు కేంద్రం పాల్పడిందని పేర్కొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ

**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య**
చింతపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహవిష్కరణ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరై బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని చింతపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తులు, స్థానికులు, గాంధీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ విగ్రహావిష్కరణతో, మహాత్ముని అహింసా మార్గాన్ని, శాంతి సందేశాన్ని ప్రజలకు గుర్తుచేసేలా ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఊరె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మచ్చర్ల యాదగిరి, అంగిరేకుల నాగభూషణం, కొండూరు పవన్ కుమార్, గోవిందు రవికుమార్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కాసారపు శ్రీను, వందనపు ఆంజనేయులు, కొమిరిశెట్టి అశోక్. సముద్రాల నగేష్, చెట్లపల్లి హరి ప్రసాద్,పూరె మల్లయ్య, మన్మధ చారి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



**చింతపల్లి, నేటి ప్రభాత సూర్య జులై6**
చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో ఆదివారం మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్లను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముస్లీం ముజావర్లు సులేమాన్, చాందు, మైబు ఆధ్వర్యంలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి.కుల మతాలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలోపీర్ల చావడి వద్దకు చేరుకొని అలావుచుట్టు డప్పు దరువులతో ఆడి పాడి అలాయ్, బలాయ్ తీసుకున్నారు .పీర్లనుదర్శించుకుని దట్టీలు, పూలు, కానుకలు మొక్కులు సమర్పించుకున్నారు. పీర్ల ముందు ఊరేగింపుగా వెళుతుండగా గ్రామ ప్రజలు దారి పొడవునా నీళ్లు పోసి దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం సమయంలో నిమజ్జనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నసర్లపల్లి మాజీ సర్పంచ్ పున్రెడ్డి సుమతిరెడ్డి, బిక్షం రెడ్డి,వంగాల వెంకటరెడ్డి తోడేటి వెంకటయ్య, కొడిదాల నాగార్జున,నల్ల రవీందర్ రెడ్డి, శిరసనగండ్ల వెంకటయ్య, చిన్న లత్తు, శిరసనగండ్ల వెంకటయ్య, శ్రీను, శంకర్ ఖాసిం, అన్వర్, పుల్కరం జంగయ్య, కొడిదల వెంకటయ్య (ఏ బూష్) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:**
జనసంఘ్ వ్యవస్థాపకులుశ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు ప్రతాప్ హాజరై ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు.దేశం మొత్తానికి హిందువులకు, ముస్లీంలకు ఒకేవిధమైన పౌరసత్వం ఉండాలని ఉద్ఘటించారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించారు.

దేశ విభజన, భెంగాల్ విభజన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆలోచన విధానంలో ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రాం రెడ్డి,బచ్చి గళ్ళ రమేష్, కందాల బల్దేవ్ రెడ్డి, అర్జున్ గౌడ్, కొంతం బాల్ రెడ్డి, యూసుఫ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిక్షపతి, రవీందర్ గౌడ్, అజయ్ గౌడ్,గుండా కృష్ణ, సురేష్, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాను: మంత్రి గడ్డం వివేక్



**చెన్నూర్, జూలై 6 (నేటి ప్రభాత సూర్య):**
చెన్నూర్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి మరియు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.
ఆదివారం చెన్నూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వినతిపత్రాలు సమర్పించగా, మంత్రి వారిని ఆసక్తితో వినిపించారు. ప్రజలతో ప్రత్యక్షంగా ముచ్చటించిన ఆయన ఆరోగ్య సమస్యలు, ఉపాధి లోపం, పేదలకు ఉపశమనం కలిగించే పథకాలు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వినతుల్లో వచ్చిన సమస్యలపై వెంటనే స్పందించేందుకు అధికారులను ఆదేశించారని ఆయన పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా నిరంతరం కృషి చేస్తానని మంత్రి వెల్లడించారు.
"ప్రతి ఒక్కరి గళం నా చెవికి వినిపించాలి. ప్రజల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాను," అని ఆయన స్పష్టం చేశారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో కొడిదాల నాగార్జున జన్మదిన వేడుకలు



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య :**
చింతపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ వృద్ధాశ్రమంలో నసర్లపల్లి గ్రామానికి చెందిన కొడిదాల నాగార్జున 44వ జన్మదిన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన జరుపుకున్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసి దుప్పట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని నాగార్జునను ఆశీర్వదించారు. వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్యామల, తేజశ్రీ,పూజ శ్రీ, నిర్మలమ్మ, లక్ష్మమ్మ, పసునూరు భాగ్యలక్ష్మి,శివప్రసాద్, భరత్,వెంకటేష్, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పీర్ల పండుగ వేడుకలు

**చింతపల్లి-నేటి ప్రభాత సూర్య (జూలై 6)**
మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చింతపల్లి మండల కేంద్రంలో చాంద్ సాహెబ్ పీరు కోసం కొలుకులపల్లి కొండల్ ఎంతో భక్తి శ్రద్ధలతో విద్యుత్ దీపాల కాంతిలో మేళ తాళాల మధ్య ఒంటె పై ఊరేగింపుగా వచ్చి పవిత్ర గ్రంధాన్ని సమర్పించారు. అన్నదాన నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న పీర్లను ఎత్తి చావడి దగ్గర వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామ ప్రజలు పీర్ల చావిడి వద్దకు చేరుకొని పూలు, గంధం, దట్టీలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆదివారం సాయంత్రం సమయంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## విద్యారంగ సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు చేపడతాం: పీడీఎస్యూ



**మంచిర్యాల, జూలై 6 (నేటి ప్రభాత సూర్య):**
విద్యారంగంలో నెలకొన్న అనేక సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటాలు నిర్వహించనున్నట్లు పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, బోధన సిబ్బంది కొరత నివారణపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వేగంగా స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పీడీఎస్యూ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ అభివృద్ధి



**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధి ఇంజాపూర్ గ్రామంలోని ప్రకాష్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కాలనీవాసులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ మాజీ సర్పంచ్ మల్లెల నర్సింహా ,మల్లెల రవి శంకర్ ,మల్లెల జంగయ్య , మల్లెల లక్ష్మయ్య ,మల్లెల కిషన్ , మల్లెల దర్శన్ , మల్లెల వంశీ ,మల్లెల ప్రేమ్ సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు అయ్యే వరకు వదిలిపెట్టం

- రైతులకు పూర్తి రుణమాఫీ చేయండి.
- 18నెలల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక్కరూపాయి అభివృద్ధి జరగలేదు.
- గత ఎమ్మెల్యే మంచిరెడ్డి ఆయంలో జరిగిన అభివృద్ధి తప్ప మరి ఏమి లేదు.
- స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ది చెబుతారు.
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ శ్రేణులు
- మాజీ ఎంపీపీ కృపేష్, టీఆర్ఎస్ నాయకులు.




**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్**
ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూ మంచి రెడ్డీ కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు చేసిన వాక్యాలు ఖండించారు. లింగం పల్లిడబుల్ బెడ్ రూమ్ లో అప్పటి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్రామ సభల ద్వారా లబ్ది దారులకు ఎంపీక చేయటం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి డబుల్ బెడ్ రూం ఇళ్లు సందర్శించి సౌకర్యాలు కల్పించాలని కోరారు తప్ప ఎలాంటి తప్పుడు మాటలు మాట్లాడాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి రెడ్డీ కిషన్ రెడ్డి నాయకత్వాన ఇబ్రహీం పట్నం నియోజక వర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. ఇబ్రహీంపట్నం కట్ట వెడల్పు చేసి యాక్సిడెంట్లు జరగకుండా చేశారని, మేము గతంలో శంకుస్థాపన చేస్తే ఇప్పుడు మీరు ప్రారంభోత్సవం చేస్తున్నారు తప్ప కొత్త గా నిధులు వచ్చింది తెచ్చింది ఏమి లేదన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎక్కడ ప్రజలకు న్యాయం జరగలేదు. రైతు భరోసా, రైతు బంధు రావడం లేదు. రుణ మాఫీ, మహిళలకు 2500, నిరుద్యోగభృతి ఇస్తానని ఇవ్వలేదు. మల్ రెడ్డికి ,మంచి రెడ్డీకి ఎంత పేరు ఉందోనియోజక వర్గ ప్రజలకు తెలుసునన్నారు. ఇబ్రహీం పట్నం క్యాంపు కార్యాల యంలో ఎవరు అందుబాటులో ఉన్నారో ప్రజలు కు తెలుసని, ఎంవిఆర్ ఫౌండేషన్ ద్వారాశిక్షణ ఇచ్చి 1400 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే బాగోతం 18 నెలలలో మొత్తం అర్థం అయిందని, ఇప్పటికైనా మంచి రెడ్డీ కిషన్ రెడ్డిపై ఇష్టాను సారంగా మాట్లాడితే ఊరుకునేది లేదు. కబర్దార్ అని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గ రాములు, మంగల్ పల్లి సొసైటి చైర్మన్ మహేందర్ రెడ్డి, దాడు మైలారం సొసైటి చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి,దేరంగుల నరసింహ, నంది కొండ భాస్కర్ రెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి, గోపాల్, సామల శ్రీనివాస్ రెడ్డి,ప్రేమ్ కుమార్,యువ నాయకులు నిట్టు జగదీష్ ,శ్రీనివాస్ రెడ్డి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లేమామిడిలో ఘనంగా పీర్ల పండుగ



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 6):**
కేశంపేట్ మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో ఆదివారం సాయంత్రం మొహర్రం పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ముహర్రం, ఇస్లామిక్ క్యాలెండర్ లో మొదటి నెల, మరియు షియా ముస్లింలకు ఇది చాలా ముఖ్యమైన పవిత్రమైన నెల. తెలుగు ప్రాంతాల్లో, ఈ పండుగను పీర్ల పండుగ అని కూడా అంటారు. ఈ నెలలో, షియా ముస్లింలు కర్బలా యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన హసన్, హుస్సేన్ లను గుర్తు చేసుకుంటారు మరియు వారి త్యాగాన్ని గౌరవిస్తారు. అని అన్నారు. మా గ్రామంలో తాతలనాటి కాలం నుండి హిందూ ముస్లింలు ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా పీర్ల పండుగ

- ఆలీ దూల అక్కపన్న అయ్యా సే
- అలావుచుట్టు డప్పు చప్పులతో విన్యాసాలు
- మాల్‌లో అన్నదాన కార్యక్రమం
- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 06):**
యాచారం మండలంలో పలువురు గ్రామాలలో పీర్ల పండుగను ముస్లింలు పవిత్రంగా జరుపుకున్నారు. ఆదివారం పీర్ల పండుగ అంటే ఇమామ్ హుస్సేన్ లో మరణానికి సంతాపంగా ఈ పండుగను మొహరం నెలలో గుర్తు చేసుకున్నారు. ఊరూరా, ప్రతి గ్రామములో, వీధిలో పీర్లను ఊరేగింపుగా తీసుకెళ్లి, డప్పు సప్పులతో, జహంగీర్ పీర్ల శిగాలతో భక్తులు కోర్కెలు తీర్చుకునేందుకు ఇంటింటికి వెళ్లి దట్టీలు, నగదు పీర్లకు సమర్పిస్తారు. కులమతాల కతీతంగా ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ప్రతి గ్రామంలో దర్గా వద్ద కొబ్బరికాయలు, ఊదు భక్తిలతో, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారు. మండల పరిధిలో మాల్ గ్రామంలో పీర్ల పండుగ వద్ద కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు, జంగయ్య ,కప్పాటి యాదయ్య, మారగోని సత్తయ్య, బట్టు యాదయ్య, చెల్లి దేవేందర్, కప్పాటి వెంకటేష్, దేరంగుల గుండయ్య దాసరి సాంబయ్య, చిన్నోళ్ల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:**
జనసంఘ్ వ్యవస్థాపకులుశ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు ప్రతాప్ హాజరై ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశం మొత్తానికి హిందువులకు, ముస్లింలకు ఒకేవిధమైన పౌరసత్వం ఉండాలని ఉద్ఘటించారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ముఖర్జీ వ్యతిరేకించారు.

దేశ విభజన, భెంగాల్ విభజన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆలోచన విధానంలో ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రాం రెడ్డి,బచ్చి గళ్ళ రమేష్, కందాల బల్దేవ్ రెడ్డి, అర్జున్ గౌడ్, కొంతం బాల్ రెడ్డి, యూసుఫ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిక్షపతి, రవీందర్ గౌడ్, అజయ్ గౌడ్,గుండా కృష్ణ, సురేష్, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాపుల్లో వరస చోరీలు



**ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్**
గుర్తు తెలియని దుండగులు వైన్స్ షాపులలో మద్యం బాటిళ్లను, నగదును మాయం చేసిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ షాపుల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై ఉన్న మల్లికార్జున వైన్స్, మంగల్ పల్లి గేట్ సమీపంలో ఉన్న కనకదుర్గ వైన్స్ లల్లో పైకప్పు రేకులను కట్ చేసి షాపుల్లోకి చొరబడి 35 వేల రూపాయలు విలువచేసే మద్యం బాటిళ్ళు, 40 వేల రూపాయల నగదును దొంగిలించారని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వైన్స్ షాపుల యజమానులు. కనకదుర్గ వైన్స్ మల్లికార్జున వైన్స్ ల లోని సిసి టీవీ ఫుటేజ్ ఉన్న డివిఆర్ బాక్స్ ను ద్వంసం చేసి ఎత్తుకెళ్లారని షాప్ యజమానుల ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఇదే వైన్స్ లలో చోరీలు జరిగినట్లు సమాచారం. క్లూస్ టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

# బస్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. మంత్రి



**మంచిర్యాల జిల్లా -నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 6.**
చెన్నూర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకట స్వామి గారులి చెన్నూర్ పట్టణంలోని లికొత్త బస్ స్టాండో 5 కొత్త బస్ సర్వీసులను ప్రారంభించారు.
ఈ సర్వీసులు చెన్నూర్ నుండి హైదరాబాద్‌తో పాటు ప్రాంతీయ కేంద్రాలు, పట్టణాలు మరియు మండలాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయనున్నాయి.
ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ: ప్రాంతీయ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థలి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది
, ప్రజల ప్రయాణ అవసరాలు తీర్చే విధంగా లిఆర్టీసీ సేవలు విస్తృతంలి చేస్తున్నాం" అని తెలిపారు.
కొత్తగా ప్రారంభించిన ఈ సర్వీసుల ద్వారా:
చెన్నూర్ నుండి హైదరాబాద్.
చెన్నూర్ నుండి మంచిర్యాల, రామగుండం, కరీంనగర్, జగిత్యాల తదితర ప్రధాన నగరాలకులిలి సులభమైన రవాణా సౌకర్యం కలిగే అవకాశం ఏర్పడింది.
ఈ కార్యక్రమానికి లిస్థా1బస్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. మంత్రి

# మత సామరస్యానికి త్యాగానికి ప్రతీక మొహర్రం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**




**మంచాల -నేటి ప్రభాత సూర్య (జూన్ 6)**
మత సామరస్యానికి త్యాగాలకు ప్రతీక మొహర్రం పండుగ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో జరిగిన మొహర్రం వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్,ఎన్నిదుల సురేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, పాండాల శ్రీనివాస్,ఎండి గాలిబ్, రావుల నాగరాజు, ఎండి అజీమ్, ఎండి జిలానీ, ఎండి ఇమ్రాన్, ఎండి గఫార్, ఎండి జాఫర్, ఎండి హర్షద్,కుకుడాల నరేందర్ రెడ్డి, పాండాల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ




**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య**
చింతపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరై బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని చింతపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తులు, స్థానికులు, గాంధీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ విగ్రహావిష్కరణతో, మహాత్ముని అహింసా మార్గాన్ని, శాంతి సందేశాన్ని ప్రజలకు గుర్తుచేసేలా ఈ కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఊరె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మచ్చర్ల యాదగిరి, అంగిరేకుల నాగభూషణం, కొండూరు పవన్ కుమార్, గోవిందు రవికుమార్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కాసారపు శ్రీను, వందనపు ఆంజనేయులు, కొమిరిశెట్టి అశోక్. సముద్రాల నగేష్, చెట్లపల్లి హరి ప్రసాద్,పూరె మల్లయ్య, మన్మథ చారి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో మహిళ శవం లభ్యం

**మంచిర్యాల, జూలై 6 (నేటి ప్రభాత సూర్య):**
మంచిర్యాల పట్టణ శివారులోని గోదావరి నదిలో ఆదివారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది.



స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గోదావరి నుండి బయటకు తీశారు. మహిళను ఎవరెవ్వరూ గుర్తుపట్ట లేకపోవడంతో పోలీసులు ఆమె వివరాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై ఆత్మహత్యనా? ప్రమాదవశాత్తు నీటిలో జారిపడిందా? అనే కోణాల్లో పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం కోసం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



**చింతపల్లి, నేటి ప్రభాత సూర్య జులై6**
చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో ఆదివారం మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్లను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముస్లీం ముజావర్లు సులేమాన్, చాందు, మైబు ఆధ్వర్యంలో మొహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. కుల మతాలకు అతీతంగా ప్రజలు పెద్ద సంఖ్యలోపీర్ల చావడి వద్దకు చేరు కొని అలావుచుట్టు డప్పు దరువులతో ఆడి పాడి అలాయ్, బలాయ్ తీసుకున్నారు .పీర్లనుదర్శించుకుని దట్టీలు, పూలు, కానుకలు మొక్కులు సమర్పించుకున్నారు. పీర్ల ముందు ఊరేగింపుగా వెళుతుండగా గ్రామ ప్రజలు దారి పొడవునా నీళ్లు పోసి దర్శించుకున్నారు. ఆదివారం సాయంత్రం సమయంలో నిమజ్జనం నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో నసర్లపల్లి మాజీ సర్పంచ్ పున్రెడ్డి సుమతిరెడ్డి, బిక్షం రెడ్డి,వంగాల వెంకటరెడ్డి తోడేటి వెంకటయ్య, కొడిదాల నాగార్జున,నల్ల రవీందర్ రెడ్డి, శిరసనగండ్ల వెంకటయ్య, చిన్న లత్తు, శిరసనగండ్ల వెంకటయ్య, శ్రీను, శంకర్ ఖాసిం, అన్వర్, పుల్కరం జంగయ్య, కొడిదల వెంకటయ్య